భారీ వర్షం..

- లోతట్టు ప్రాంతాలు జలమయం
- రోడ్లపైకి చేరిన వరద నీరు
- ఇబ్బందులు పడ్డ వాహనదారులు

అబిడ్స్, మే 16 : అకస్మాత్తుగా భారీగా వర్షం కురిసి గంట పాటు రహదారులపై వర్షం నీరు నిలిచి పోయింది. గురువారం మ ధ్యాహ్నం గోషామహల్ నియోజకవర్గం పరిధిలోని తోప్‌ఖానా, ఉస్మాన్‌గంజ్, రంగ్‌మహల్ చౌరస్తా, దారుస్సలాం, గోషామహల్ ప్రాంతాలలో వర్షం నీరు భారీగా నిలిచి పోవడంతో వాహనదారులు రాక పోకలకు ఇబ్బందులు పడ్డారు. నాంపల్లి గృహకల్ప ప్రధాన రహదారిలోని ఆర్టీసీ బస్ స్టాపులోకి వర్షం నీరు చేరింది. కోఠి, అబిడ్స్, మొజాంజాహిమార్కెట్, మల్లెపల్లి, పుత్లి బౌలి, బేగంబజార్, గౌలిగూడ చమాన్ తదితర ప్రధాన రహదారులలో వర్షం నీరు రోడ్లపై ప్రవహించింది. మహా నగర పాలక సంస్థ అత్యవసర సిబ్బంది ద్వారా మ్యాన్‌హోళ్లపై పేరుకు పోయిన చెత్తా చెదారాన్ని తొల గించి వర్షం నీరు సాఫీగా వెళ్లేందుకు చర్యలు తీసుకు న్నారు. నాంపల్లి బీజేపీ కార్యాలయం నుంచి ఎంజె మార్కెట్ రోడ్డు వరకూ భారీగా నీటి ప్రవాహం ఉండ డంతో ద్విచక్ర వాహనదారులు ముందుకు వెళ్లలేక పోయారు. దీంతో చాలా సేపు ట్రాఫిక్ స్తం భించి పోయింది. జీహెచ్‌ఎంసీ ఖైరతాబాద్ జోన్ ఎస్ఈ సహ దేవ్ రత్నాకర్ ఇంజినీరింగ్ అధికారులను అప్రమత్తం చేస్తూ వర్షం నీరు సాఫీగా వెళ్లేలా ప్రత్యేక శ్రద్ధ తీసుకు న్నారు.

తాడ్‌బండ్‌లో..

సచివాలయం బస్ స్టాప్‌లో నిలిచిన వర్షం నీరు సాఫీగా వెళ్తేందుకు సిబ్బంది చేస్తున్న పనులను పర్యవేక్షిస్తున్న ఖైరతాబాద్ జోన్ ఎస్ఈ సహదేవ్ రత్నాకర్

ఉధృతంగా ప్రవహించిన కాల్వలు ..

నియోజకవర్గం పరిధిలోని హబీబ్‌నగర్, ఉస్మాన్ గంజ్, మాలకుంట నాలాలు ఉధృతంగా ప్రవహిం చాయి. అదే విధంగా సూర్యమహల్, దారుస్సలాం, ఆగాపురా తదితర ప్రాంతాలలో వర్షం నీరు నిలిచింది.

పత్తాలేని జీహెచ్‌ఎంసీ 14- సర్కిల్ ఇంజినీరింగ్ అధికారులు..

అకస్మాత్తుగా భారీ వర్షం కురవగా జీహెచ్‌ఎంసీ 14- సర్కిల్ ఇంజినీరింగ్ విభాగం అధికారులు సరైన చర్యలు తీసుకోవడంలో విఫలమయ్యారు. వర్షం నీరు సాఫీగా పోయేలా ప్రత్యేక చర్యలు తీసుకోవాల్సిన ఇంజినీరింగ్ విభాగం ఈఈ పట్టించుకోలేదనే విమర్శలు వచ్చాయి. మాన్‌సూన్ సిబ్బందిని అప్రమత్తం చేసి మ్యాన్‌హోల్‌లపై పేరుకు పోయిన చెత్తను తొలగించపోడంతో వాహనదా రులకు ఇబ్బందులు తప్పలేదు.

మల్లేపల్లిలో మాంగార్ బస్తీలో..

మెహిదీపట్నం : మల్లేపల్లి డివిజన్ మాంగార్ బస్తీలో విద్యుత్ స్తంభం విరగడంతో విషయం తెలుసుకున్న ఎంఐఎం నాయకుడు జాఫర్‌ఖాన్ అక్కడికి చేరుకుని విరిగిన స్తంభాన్ని తొలగింప చేశారు.

చెట్ల కొమ్మల తొలగింపు ..

వర్షం కారణంగా రోడ్లపై విరిగిన చెట్ల కొమ్మలను జీహెచ్‌ఎంసీ అధికారులు గురువారం సాయంత్రం తొల గించారు. ఎమర్జన్సీ బృందాలను రంగంలోకి దింపి వర్షం నీరు సక్రమంగావెళ్లేలా చర్యలు తీసుకున్నారు.

మొజాంజాహి మార్కెట్ చౌరస్తాలో వర్షం నీటి ప్రవాహం

ఎంజె మార్కెట్‌లో వర్షం నీటిలో పండ్ల బండి

చార్మినార్ రోడ్డులో వర్షంలో వెళ్తున్న పాదచారులు

మెహిదీపట్నంలో చెట్ల కొమ్మలను తొలగిస్తున్న సిబ్బంది

రాంనగర్ రోడ్డులో వర్షంలో వాహనదారుల తిప్పలు

కవాడిగూడలో..

కవాడిగూడ/ చిక్కడపలి, మే 16: నగరంలో గురు వారం సాయంత్రం కురిసిన అకాల వర్షంతో రోడ్లన్నీ చెరువులను తలపించాయి. కవాడిగూడ, భోలక్‌పూర్ డివిజన్‌లలోని ప్రధాన రహదారులతో పాటు కాలనీలు, బస్తీల్లో వరదనీరు మోకాలి వరకు రావడంతో ప్రాయా ణికులు, పాదచారులు ఇబ్బందులకు గురయ్యారు. కవా డిగూడ డివిజన్‌లోని ఇందిరాపార్కు, దోమలగూడ, లోయర్ ట్యాంక్‌బండ్ ప్రాంతంలోని రామకృష్ణ మఠం, అంబేద్కర్ నగర్, గాంధీనగర్ కొత్త బ్రిడ్జీ, కాలనీలు, బస్తీలు, భోలక్‌పూర్‌లోని పలు బస్తీలలో వరద నీరు చేరుకోవడంతో ప్రజలు ఇబ్బందులు ఎదుర్కొన్నారు. జలమయ మైన రోడ్లను జీహెచ్‌ఎంసీ డీఆర్ఎఫ్ బృందాలు రంగంలోకి దిగి వరద నీటిని క్లియర్ చేశారు. కాగా ఇన్నిరోజులుగా ఎండ లతో సతమతమైన నాగర వాసులు వర్షం కురియడంతో ఉపశమనం పొందారు.

పలు చోట్ల నెలకొరిగిన చెట్లు ..

చిక్కడపల్లిలో గురువారం సా యంత్రం వర్షం కారణంగా రోడ్ల పై వరద నీరు చేరిం ది. చెట్లు కూలడంతో ప్రజలు ఇబ్బందులు పడ్డా రు. ఆర్టీసీ క్రాస్ రోడ్స్‌లోని కార్మిక శాఖ కార్యాలయంలో సమీపంలో భారీ చెట్టు కూలడంతో వాహనాల రాకపో కలు నిలిచి పోయాయి. వర్షం కారణంగా చిక్కడపల్లి, వివేక్‌నగర్ ప్రాంతాల్లో రెండు గంటల సేపు విద్యుత్‌కు అంతరాయం కలిగింది. రాంనగర్ లోని గణేశ్ నగర్, ఆర్ఎస్ నగర్ ప్రాంతాల్లో వరద నీరు చేరడంతో ప్రజలు ఇబ్బందులు పడ్డారు.

రాంనగర్‌లో వర్షంలో బుస్సు ఎక్కడానికి చెయ్యి చాచుతున్న హహిళ

గాంధీనగర్ కొత్తబ్రిడ్జీ పైకి చేరిన వర్షం నీరు

చిక్కడపల్లి పోలీస్ స్టేషన్ సమీపంలో కూలిన చెట్టు

రాంనగర్‌లో వర్షం నీటిలో వెళ్తున్న వాహనదారులు

కాచిగూడలో కురిసిన భారీ వర్షానికి చెట్టు కొమ్మలు విరిగి పడ్డాయి. ఈ విషయం తెలుసు కున్న కార్పొరేటర్ ఉమాయాదవ్ ఘటనా స్థలాన్ని పరిశీలించి, సంబంధిత అధికారులకు సమా చారం అందించి రోడ్డుకు అడ్డంగా పడి ఉన్న చెట్టు కొమ్మ లను తొలగింపజేశారు.

– కాచిగూడ, మే 16

హజ్ యాత్రికులకు సన్మానం

హజ్ యాత్రకు వెళ్లడం అదృ ష్టమని గోల్కొండ ఏసీపీ సయ్యద్ ఫయాజ్ అన్నారు. గురువారం గోల్కొండ పోలీస్ స్టేషన్‌లో హజ్ యాత్రికులను ఏసీపీ సయ్యద్ ఫయాజ్, ఇన్‌స్పె క్టర్ సైదులు, మైత్రి , పీస్ కమిటీ నాయకులతో కలిసి సన్మానిం చారు. నాయకులు పరమా నందం, జైనుల్లాబెదిన్ ఆబేద్, అక్బర్ తదితరులు పాల్గొన్నారు. – మెహిదీపట్నం, మే 16

మెహిదీపట్నంలో సీవరేజీ పైపు లైన్ల నిర్మాణ పనులు

నాంపల్లి నియోజకవర్గం మెహిదీ పట్నం డివిజన్ సంతోష్‌నగర్ కాల నీలో సీవరేజీ లైన్ల నిర్మాణ పనులను గురువారం జలమండలి అధికారులు ప్రారంభించారు. నాంపల్లి ఎమ్మెల్యే మహ్మద్ మాజీద్ హుస్సేన్ ఆదేశా లతో ఈ పనులను ఎంఐఎం నాయ కులు సమీఉల్లా చాంద్ పర్యవేక్షిం చారు.

– మెహిదీపట్నం మే 16

తెలంగాణ రాష్ట్ర సాధకుల డ్యాకుమెంటరీ 18 నుంచి ప్రారంభం



అభివాదం చేస్తున్న ఉద్యమకారుల ఫోరం నేతలు

రవీంద్రభారతి, మే 16: తెలంగాణ ఉద్య మకారుల చరిత్రను తెలియజేయుట కోసం తెలంగాణ రాష్ట్ర సాధనకుల డాక్యుమెంటరీ ఈ నెల 18 నుంచి ప్రారంభించనున్నట్లు తెలంగాణ ఉద్యమకారుల ఫోరం నేతలు చెప్పారు. గురువారం బషీర్‌బాగ్ ప్రెస్‌క్లబ్‌లో ఫోరం చైర్మన్ డాక్టర్ చీమ శ్రీని వాస్, ప్రధాన కార్యదర్శి పట్లోళ సురేందర్‌రెడ్డి, కన్వీనర్లు గుండేటి ఐలయ్యయాదవ్, గుర్జని వెంకటే శ్‌గౌడ్, ఉం డాల లాలయ్య పా ల్గొని మాట్లాడారు. ఫోరం చైర్మన్ మాట్లాడుతూ.. తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుమల రేవంత్ రెడ్డి ఎన్నికల వాగ్దానంలో తెలంగాణ ఉద్య మకారులకు 250 గజాల ఇంటి స్థలం ఇస్తా నని ఎన్నికల మేనిఫెస్టోలో పెట్టారని, అందుకు తక్షణమే ఇంటి స్థలాలను ఇవ్వా లని ఆయన డిమాండ్ చేశారు. రాష్ట్రం ఏర్పడి 10 సంవత్సరాలు పూర్తి ఆయన సందర్భంగా తెలంగాణ ఉద్యమకారుల ఫోరం ఆధ్వర్యంలో దశాబ్ది ఉద్యమాలను ఆత్మగౌరవ సాధన ఉత్సవాలను జరుపుకో వాలని పిలుపుని స్తున్నామన్నారు. తెలం గాణ ఉద్యమకారుల చరిత్రను తెలియజేస్తూ ఈ నెల 18 నుంచి డ్యాకుమెంటరీని ప్రారం భిస్తున్నట్లు ఆయన వెల్లడించారు. ప్రతి ఉద్య మకారుడు రాష్ట్రంలోని 33 జిల్లాలో ఈ డ్యాకుమెంటరీని ప్రదర్శిస్తూ ప్రజలకు తెలి యజేయాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో జ్యోతిరెడ్డి , షేక్ చాంద్, పాస్ట ర్ జెర్మియ కొంతం వీరస్వామి, బి.ఇంద్రకు మార్, జెనిగ విష్ణువర్ధన్, నూనె రాజేశం, మాడ నారాయణరెడ్డి పాల్గొన్నారు.

యువకుడి ఆత్మహత్య

కవాడిగూడ, మే 16: కుటుంబ కలహాలతో ఓ యువ కుడు ఉరివేసుకొని ఆత్మహత్యకు పాల్పడ్డాడు. ఈ ఘటన గాంధీనగర్ పోలీస్‌స్టేషన్ పరిధిలో గురువారం జరిగింది. ఇన్‌స్పెక్టర్ డి.రాజు కథనం ప్రకారం.. బన్సీ లాల్‌పేట సీసీ నగర్‌లో నివాసి డే చంద్రశేఖర్ (21) హమాలీ వర్కర్. కుటుంబం కలహాలతో జీవితంపై విరక్తి చెందాడు. దీంతో అతడు సమీపంలోనే ఉన్న పెద్దన్న ఇంటికి వెళ్లి.. బుధవారం రాత్రి ఫ్యాన్‌కు తాడుతో ఉరివేసుకుకొని ఆత్మహత్య చేసుకున్నాడు. గురువారం ఉదయం చూసిన కుటుంబ సభ్యులు వెంటనే గాంధీనగర్ పోలీసులకు సమాచారమిచ్చారు. పోలీసులు ఘటనా స్థలానికి చేరుకొని మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం గాంధీ ఆస్పత్రికి తరలించారు. మృతుడి సోదరి ఇచ్చిన ఫిర్యాదు మేరకు.. కుటుంబ కల హాలతోనే చంద్రశేఖర్ ఆత్మహత్య చేసుకున్నాడని పోలీ సులు తెలిపారు. కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తు న్నట్లు ఇన్‌స్పెక్టర్ రాజు పేర్కొన్నారు.

డెంగ్యూ నివారణపై అవగాహన

జాతీయ డెంగ్యూ దినోత్సవం సందర్భంగా గురువారం జీహెచ్‌ఎంసీ మలేరియా విభాగం ఆధ్వర్యంలో బాగ్ అంబర్‌పేట ప్రైమరీ హెల్త్ సెంటర్‌లో డెంగ్యూ నివారణపై అవగాహన ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో డీఎంహో నిరంజన్, ఎంపీహెచ్ఎస్ శ్రీనివాస్,ఈఎఫ్‌స్త్ర రాఘవేందర్ తదిత రులు పాల్గొన్నారు.

– గోల్నాక

కోర్టు ఉత్తర్వులు ధిక్కరించే వారిపై చర్యలు

సమావేశంలో మాట్లాడుతున్న సల్వాది శ్రీరాం, కార్యదర్శి విఠల్ బాబు తదితరులు

సుల్తాన్ బజార్, మే 16: ఒకటో సీని యర్ సివిల్ జడ్జి కోర్టు ఇచ్చిన ఇంజక్షన్ ఉత్తర్వులను ధిక్కరించే, హేళన చేసే ఉద్యోగులు న్యాయపరమైన చర్యలను ఎదుర్కోవలసి వస్తుందని టీఎన్జీవో నగర శాఖ అధ్యక్షుడు సల్వాది శ్రీరాం హెచ్చ రించారు. ఈ మేరకు గురువారం నాంప ల్లిలోని నగర శాఖ కార్యాలయంలో నిర్వ హించిన సమావేశంలో ఆయన కార్యదర్శి విఠల్‌బాబుతో కలిసి మాట్లాడారు. న్యాయ స్థానం ఇచ్చిన ఇంజక్షన్ ఉత్తర్వు లను అమలు చేసే దిశగా ఆరర్ కాపీలను నగరంలోని అన్ని హెచ్‌వోడీల యూనిట్‌ల లోని ఉద్యోగులకు అందజేయడం జరుగు తుందని అన్నారు. కొందరు ఉద్యోగులు కోర్టు ఉత్త ర్వులను బేఖాతరు చేస్తూ ఇష్టారీ తిన వ్యవహరిస్తున్నారని, ఇంజక్షన్ ఆర్డర్లను హేళన చేసి మాట్లాడి ఉద్యోగులలో అయోమ యాన్ని కల్గించడాన్ని ఆయన తీవ్రంగా ఖండించారు. కోర్టు ఇచ్చిన ఉత్తర్వు లను ప్రతి ఉద్యోగి తప్పనిసరిగా గౌరవించాల న్నారు. కోర్టు ఆర్డర్‌ను ధిక్కరించడాన్ని తీవ్రంగా పరిగణించి చర్యలకు ఉపక్రమిస్తా మని ఆయన హెచ్చరించారు. కార్యక్రమం లో నగర శాఖ సభ్యులు వినోద్ కుమార్, యాదగిరి మధు పాల్గొన్నారు.

ఐటీఐలలో ప్రవేశానికి దరఖాస్తుల ఆహ్వానం

16వ తేదీ నుంచి ఆన్‌లైన్లో స్వీకరణ

అబిడ్స్, మే 16: తెలంగాణ ప్రభుత్వ పారి శ్రామిక శిక్షణ సంస్థ(ఐటీఐ)లో ప్రవేశాల కోసం ఆన్‌లైన్‌లో దరఖాస్తులను ఆహ్వానిస్తు న్నట్లు మల్లేపల్లి ఐటీఐ ప్రిన్సిపాల్ పుష్పాల జ్యోతిరాణి ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఎని మిదో తరగతి, పదో తరగతి ఉత్తీర్ణులై 14 ఏండ్ల విద్యార్థులు ఈ ప్రవేశాలకు అర్హులని తెలిపారు. ఆసక్తి కలిగిన వారు తమ సర్టిఫికె ట్లను వెబ్‌సైట్‌లో పొందుపర్చాలని https://iti.telangana.gov.in వెబ్ సైట్లో ఈ నెల 16వ తేదీ నుంచి జూన్ 10వ తేదీ వరకు తమ దరఖాస్తులను దాఖలు చేసు కోవాలని కోరారు.

డెంగ్యూ నివారణపై అవగాహన ర్యాలీ..

ముషీరాబాద్‌లో డెంగ్యూ నివారణపై అవగాహన ర్యాలీ నిర్వహిస్తున్న ముషీరాబాద్ యూపీహెచ్‌సీ డాక్టర్ దీప్తి ప్రియాంక తదితరులు

కవాడిగూడ, మే 16: పరిసరాల పరిశు భ్రతతోనే దోమల నివారణ సాధ్యమని ముషీ రాబాద్ యూపీహెచ్‌సీ వైద్యాధికారి దీప్తి ప్రియాంక అన్నారు. జాతీయ డెంగ్యూ నివా రణ దినోత్సవం సందర్భంగా గురువారం జీ హెచ్‌ఎంసీ ఎంటమాలజిస్ట్ విభాగం ఆధ్వ ర్యంలో ముషీరాబాద్ యూపీహెచ్‌సీ పరిసర ప్రాంతాల్లో డెంగ్యూ వ్యాధి నివారణపై అవ గాహన ర్యాలీ నిర్వహించారు. ఈ సంద ర్భంగా ఆమె మాట్లాడుతూ ఇంటి పరిసర ప్రాంతాల్లో నీటి నిలువ ఉంచకూడదని అన్నారు. రానున్న వర్షాకాలాన్ని దృష్ట్యా ఉంచుకొని సీజనల్ వ్యాధుల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని ఆమె సూచించారు. ఈ కార్యక్రమంలో జీహెచ్‌ఎంసీ ఎంటమాల జిస్ట్ విభాగం సూపర్‌వైజర్ యాదగిరి, మలే రియా విభాగం రాజు, వినోద్ సిబ్బంది పాల్గొన్నారు.

పట్టుదలతో కృషి చేస్తే సివిల్స్‌లో విజయం..

నందాల సాయి కిరణ్‌ను సన్మానిస్తున్న బ్రాంచ్ హెడ్ కృష్ణ సింగ్

చిక్కడపల్లి, మే 16 : సమయ పాలన, క్రమశిక్షణ, పట్టుదలతో కృషి చేస్తే సివిల్స్‌లో మంచి ర్యాంకు సాధించవచ్చునని ఆల్ ఇండియా 27ర్యాంకర్ నందాల సాయికిరణ్ సివిల్స్ అభ్యర్థిలకు సూచించారు. ఆర్టీసీ క్రాస్ రోడ్స్ లోని విజన్ ఐఏఎస్ ఆధ్వర్యంలో సివిల్స్‌కు ప్రిపేర్ అవుతున్న అభ్య ర్థుల కోసం గురువారం యూపీ ఎస్‌సీ ప్రిపరేషన్ సెమినార్, టాప ర్స్‌టాక్ ను నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఆయన హాజరై మాట్లాడారు. సివిల్స్‌ను లక్ష్యంగా పెట్టుకుని చదువాలని సూచించారు. ఈ కార్యక్ర మంలో విజన్ ఐఏస్ సౌత్ రీజియన్ బ్రాంచ్ హెడ్ కృష్ణ సింగ్ ర్యాంకర్లను సన్మానించారు.

భిన్నత్వంలో ఏకత్వమే కుటుంబం : హిప్పో పద్మ

విద్యార్థులకు బహుమతులు అందజేసిన డాక్టర్ హిప్పో పద్మాకమలాకర్, కృష్ణవేణి

కవాడిగూడ, మే 16: భిన్నత్వంలో ఏక త్వమే కుటుంబమని ప్రోగ్రెసివ్ సైకాలజిస్ట్స్ అసియేషన్ ఇఫ్ ఇండియా అధ్యక్షురాలు డాక్టర్ హిప్పో పద్మా కమలాకర్, నవభారత్ లయన్స్ క్లబ్ ప్రతినిధి జి. కృష్ణవేణి అన్నారు. అంతర్జాతీయ కుటుంబాల దినోత్సవం సంద ర్భంగా గురువారం దోమలగూడలోని రామ కృష్ణ మఠంలో యోగా నంద రఘు మహా రాజు, నవ భారత లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో గురువారం బాలల సేవా విభాగంలో 'కు టుంబాలు- వాతావరణ మార్పులు' అనే అంశంపై డ్రాయింగ్, వ్యాసరచన పోటీలు, ఫ్యాన్సీ డ్రెస్ పోటీలను నిర్వహించారు. ఈ పోటీలలో గెలుపొందిన వారికి బహుమ తులు, మెడల్స్, పుస్తకాలను అందజేశారు. విద్యార్థులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలి

కోఠి ఆర్ఎఫ్‌పీటీసీ ఆవరణలో జాతీయ డెంగ్యూ నివారణ దినోత్సవం సందర్భంగా ప్రతిజ్ఞ చేస్తున్న వైద్యాధికారులు, సిబ్బంది

సుల్తాన్‌బజార్, మే 16 : డెంగ్యూ జ్వరం నూటికి తొంభై తొమ్మిది శాతం మందికి తగ్గి పోతుందని కింగ్ కోఠి ఎస్‌పీహెచ్‌ఓ డాక్టర్ పద్మజ పేర్కొన్నారు. జాతీయ డెంగ్యూ నివా రణ దినోత్సవాన్ని పురస్కరించుకుని గురు వారం కోఠి ఆర్ఎఫ్‌పీటీసీ ఆవరణలో ఏర్పా టు చేసిన ప్రతిజ్ఞ కార్యక్రమానికి ఆమె ముఖ్య అతిథిగా విచ్చేశారు. అనంతరం ఆమె మాట్లా డుతూ.. ఆడ ఈడీస్ ఈజిప్టై దోమ కుట్టడం ద్వారానే డెంగ్యూ వైరస్ ఒకరి నుంచి మరొ కరికి వ్యాపిస్తుందన్నారు. సకాలంలో చికిత్స తీసుకుంటే వెంటనే నయమవుతుందని తెలి పారు. దోమలు కుట్టకుండా ఉండేందుకు పరి సరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని ఆమె సూచించారు. యూపీహెచ్‌సీ మెడికల్ ఆఫీ సర్ మనోజ్‌రెడ్డి, డీపీఎంఓ శ్రీనివాస్‌రెడ్డి, మలేరియా సబ్ యూని ట్ ఆఫీసర్ వెంకటే శ్వర్‌రెడ్డి, హెల్త్ అసిస్టెంట్ సునీల్ రెడ్డి, హెచ్‌వీ నర్సుబాయి, పీహెచ్‌ఎన్‌లు రామలక్ష్మి, విజ యమ్మ, సుల్తాన్‌బజార్, ఇసామియా బజార్ యూపీహెచ్‌సీలకు చెందిన ఎఎన్‌ఎంలు, ఆశా వర్కర్‌లు పాల్గొన్నారు.